# అమ్మ కృప ఉండాలి

- బీఆర్ఎస్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధిస్తుంది
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యూత్ నాయకుడు కార్తిక్‌రెడ్డి

కందుకూరు/కందుకూరు, అక్టోబర్ 24 : ప్రజలకు అమ్మ కృప ఉండాలని బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు కార్తిక్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని లేమూరు గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అమ్మ దయవల్ల రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధిస్తుందని చెప్పారు. అమ్మ దయవల్ల ప్రజలందరూ, సుఖ సంతోషాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలు, కులాల వారికి ప్రాధాన్యతను ఇస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలు కలిగి ఉండాలని, దేవాలయాలకు వెళ్లే అలవాటు చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, సర్పంచ్ పరంజోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గణేశ్, యూత్ నాయకులు తాళ్ల కార్తిక్, సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, ఢిల్లి శ్రీధర్ ముదిరాజ్, జైపాల్, మోహన్‌రెడ్డి, మల్లేశ్, జంగయ్య, రహీమ్, ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, దేవేందర్, రవీందర్, శ్రీనివాస్, కృష్ణ, ఐలయ్య, మహేశ్, వెంకటేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.



కందుకూరు, లేమూరులో అమ్మవారిని దర్శించుకుంటున్న కార్తిక్‌రెడ్డి

**అగర్‌మియగూడలో...**


మండల పరిధిలోని అగర్‌మియగూడలో బీఆర్ఎస పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ వడ్డెపల్లి రేవంత్‌రెడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి యాదవరెడ్డి, జనార్దన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సావంత్‌రెడ్డి, విజయ, పాపి భక్తులు పాల్గొన్నారు.

**సబితా ఇంద్రారెడ్డి గెలుపునకు కృషి చేయాలి**

కందుకూరు : నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సునాయసంగా గెలుస్తుందని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మంత్రి విజయం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల కార్తిక్, మండల సోషల్ మీడియా కన్వీనరుర్ బొక్క దీక్షిత్‌రెడ్డి, బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి కాసోజు ప్రశాంత్‌చారిలతో కలిసి మాట్లాడుతూ, ప్రతి పక్షాల అభ్యర్థులకు డిపాజిట్ దక్కనియ్యవద్దని కోరారు. నిరంతరం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. దాసర్లపల్లి గేటు వరకు మెట్రో, మెడికల్ కళాశాల పనులు పూర్తి కావాలంటే బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



కందుకూరులో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



కందుకూరు,అగర్‌మియగూడలో అమ్మవారి పూజలో రేవంత్‌రెడ్డి

## అభివృద్ధికి పట్టం కట్టండి

**మంత్రి సబితా ఇంద్రారెడ్డి.**



మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అకాన్‌పల్లి సర్పంచ్ ముక్కెర యాదయ్య, గ్రామస్తులు

మహేశ్వరం, అక్టోబర్ 24: అభివృద్ధికి పట్టం కట్టి మరోసారి నియోజక వర్గం ఎమ్మెల్యేగా అవకాశం కలిపించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం అకాన్‌పల్లి సర్పంచ్ ముక్కెర యాదయ్య, బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆ గ్రామ నాయకులు మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నగరంలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు రాజకీయాలకు అతీతంగా లబ్ధి చేకూరుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించి, నియోజక వర్గ అభివృద్దే ధ్యేయంగా ఆహర్నిషలుగా కృషి చేస్తున్న తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, కుమార్, సంజీవ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

యాచారం, అక్టోబర్24: మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో నిర్వహించిన టీపీఎల్–2 క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు సోమవారం బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి రూ.6 వేలు, రెండో బహుమతి రూ.4 వేల నగదుతో పాటు ట్రోఫీలను మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేశ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభు త్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎంతో కృషి చేస్తున్నదన్నా రు. క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వైభవంగా దసరా ఉత్సవాలు



మహేశ్వరంలో రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు

**జమ్మి చెట్ల వద్ద పూజలు**

మహేశ్వరం/కందుకూరు/బడంగ్‌పేట, అక్టోబర్ 24 : దసరా పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రావణాసురుడిపై రాముడు గెలిచిన సందర్భంగా జమ్మిచెట్టుపై దాచిన ఆయుధాలను తిరిగి తీసుకున్న రోజుగా ఏ కార్యక్రమం చేసిన విజయం చేకూరుతుందని, ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీ. సాయంత్రం గ్రామ పెద్దలు గ్రామస్తులందరూ కలిసి సామూహికంగా జమ్మి పూజ చేసిన తర్వాత ఒకరికి ఒకరు జమ్మి ఆకులను ఇచ్చుకొని శుభాకాంక్షలను తెలుపుకున్నారు. ఇళ్లలో దేవుళ్ల ఫొటోల వద్ద జమ్మి కొమ్మలను ఉంచి పూజలను చేశారు. ఈ దసరా ఉత్సవాల్లో ఆయా గ్రామాల్లో ప్రజలతో పాటు సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు జమ్మి చెట్ల వద్ద శమి పూజల్లో పాల్గొని అలయ్ బలయ్ చేసుకున్నారు.

**మంత్రి సబితారెడ్డికి దసరా శుభాకాంక్షలు**




దసరా పండుగ సందర్భంగా ఓ అభిమాని సీఎం కేసీఆర్ వ్యాసంతో రాసిన సంచికను మంత్రి సబితా ఇంద్రారెడ్డికి అందజేస్తున్న దృశ్యం

బడంగ్‌పేట : దసరా పర్వదినం పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చి మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్‌లో మంత్రికి పూల బొకేలు, ముఖ్యమంత్రి కేసీఆర్ పేరుతో రాసిన వ్యాసాన్ని ఓ అభిమాన్ని మంత్రికి అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. త



కందుకూరు, దెబ్బడగూడలో రావణసురుడు వధలో పాల్గొన్న శ్రావణి జంగారెడ్డి, లక్ష్మీ దేవేందర్‌రెడ్డి



కందుకూరు, దాసర్లపల్లిలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న పురోహితులు రాజశరమ్మ, మాజీ సర్పంచ్ దేవేందర్, గ్రామస్తులు